క్లుప్తంగా

బీసీలంతా ఏకం కావాలి



మాట్లాడుతున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: జనాభా ప్రాతిపదికన బీసీల రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ జనగణన చేపట్టాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఆదివారం మాట్లాడారు. బీసీ జనగణన, రిజర్వేషన్ల సాధనకోసం పెద్దపల్లిలో 86 రోజులుగా సాగుతున్న రిలేదీక్షల శిబిరాన్ని అర్ధరాత్రి తొలగించారని ఉష అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీసీలంతా ఏకమై ఉద్యమించి ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచి రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన అవసరముందన్నారు. అప్పటిదాకా బీఎస్పీ పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఇన్‌చార్జి బాలకళ్యాణ్, నాయకులు రాజు, కుమ్మరిసవిత, వెంకటేశ్, శేషాద్రి, దుర్గయ్య, గోపాల్, అనిల్, శారద, మధు తదితరులున్నారు.

దాసరి ఉషకు సత్కారం

పెద్దపల్లి బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉషను అఖిల భారత యునైటెడ్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన మహసభ కార్యక్రమంలో సత్కరించారు. పెద్దపల్లి ప్రాంత నేతలను సన్మానించారు.

హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: హమాలీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. ఈ నెల 29 న తలపెట్టిన చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది హమాలీలు శ్రమిస్తున్నారన్నారు. హమాలీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నామని వివరించారు. చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కోరారు. నాయకులు అంజయ్య, సత్తయ్య, రాజవెల్లి, రాజయ్య, శ్రీనివాస్, మల్లేశ్, నర్సయ్య, రమేశ్, రవి తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మనోహర్‌రెడ్డి

పాలకుర్తి: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి కోరారు. ఆదివారం మారేడుపల్లి, ముంజంపల్లి, ఉండేడ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గంధం లక్ష్మీనారాయణ, పల్లె అశోక్, సుధగోని శ్రీనివాస్, నాయకులు వ్యాళ్ల రాంరెడ్డి, చొప్పదండి బుచ్చిలింగయ్య, డైరెక్టర్‌లు జలంధర్‌రెడ్డి, కృష్ణ, సీఈవో సదయ్య, రైతులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం సోమవారం ప్రారంభమవుతుందని ఐకేపీ సభ్యురాలు తూడి స్వప్న తెలిపారు. కావున రైతులు ప్రజాప్రతినిదులు పాల్గొని విజయవంతం చేయాలని స్వప్న పెర్కొన్నారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్ పీఏసీఎస్ పరిధిలో ఉన్న నీరుకుల్ల, కోమండ్లపల్లి, కాట్నపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సోమవారం ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ కార్యదర్శి బూర్గు సంతోష్ తెలిపారు. కార్యక్రమానికి ఎంపీపీ బాలాజీ రావు, జెడ్పీటీసీ స్వరూప రాణి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

కమాన్‌పూర్: కమాన్‌పూర్, రామగిరి మండలంలోని కమాన్‌పూర్, ముల్కలపలి, రత్నాపూర్, కల్వచర్ల, లోంకకేసారం, ముస్త్యాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏపీఎంలు శైలజశాంతి, స్వరుపరాణి తెలిపారు.

మార్కెట్‌యార్డు నిర్మాణమెప్పుడో?

- ఆరేళ్లయినా అమలుకు నోచుకోని మార్కెట్ నిర్మాణం
- నిధులు మంజూరు కోసం ఎదురుచూపులు
- మూడేళ్ల క్రితమే పాలకవర్గం నియామకం



పుట్నూర్‌లో వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం

పాలకుర్తి: రామగుండం నియోజకవర్గ పరిధిలోని రైతులు పండించిన పంటలను అమ్ముకునేందుకు వీలుగా పాలకుర్తి మండలం పుట్నూర్‌లో నిర్మించనున్న వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణానికి మోక్షం లభించడంలేదు. మార్కెట్ యార్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి ఆరేళ్లు పూర్తయినా.. ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. దీంతో నియోజకవర్గ పరిధి రైతులకు మార్కెటింగ్ ఇబ్బందులు తప్పడం లేదు.

2017లో భూమిపూజ..

2017లో అప్పటి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ నియోజకవర్గంలో మార్కెట్ యార్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు.పుట్నూర్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసేందుకు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి భూమిపూజ చేశారు. అయితే 2018 సాధారణ ఎన్నికల కారణంగా పనులు ప్రారంభించలేదు. తదనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరుకంటి చందర్ 2020లో మార్కెట్‌యార్డుకు నూతన పాలకవర్గాన్ని నియమించారు. పుట్నూర్ రైతువేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో పాలకవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. స్వయంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మార్కెట్‌యార్డు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఇది జరిగి మూడేళ్లయినా స్థానికంగా భూమి చదును పనులు మినహా ఇప్పటికీ ఏలాంటి పనులను చేపట్టకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మార్కెట్ యార్డులో భవన నిర్మాణంతో పాటు చుట్టూ ప్రహరీ, బోర్‌వెల్ నిర్మాణానికి రూ.22 లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటిలో రూ.5లక్షలతో భూమిని చదును చేసే పనులు నిర్వహించారు. మిగతా పనులకు ఇప్పటికీ టెండర్ ప్రక్రియ ప్రారంభించకపోవడంతో పనుల నిర్వహణ ఆలస్యమవుతోంది.

జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిందే...

నియోజకవర్గంలోని రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, పసుపుతో పాటు కందులు, పెసలు వంటి అపరాలను ప్రధానంగా పండిస్తారు. వీటిలో వరిపంటను అమ్ముకునేందుకు గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండటంతో వాటిని విక్రయించుకోవడం కొంత తేలికైంది.

ఆరేళ్లయినా అతీ గతి లేదు



నియోజకవర్గ రైతుల కోసం మార్కెట్‌యార్డు అవసరమని అప్పటి ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు విన్నవించి మంజూరు చేయించుకున్నాం. రైతులందరం ఎంతో సంతోషపడ్డాం. అందుబాటులో మార్కెట్ ఏర్పాటైతే మార్కెటింగ్ తిప్పలు తప్పుతాయని అనుకున్నాం. కానీ మార్కెట్‌యార్డు మంజూరై ఆరేళ్లు కావస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. పాలకవర్గాన్ని మాత్రం నియమించారు.

– బాలాజీరావు, స్థానికుడు

ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం

పుట్నూర్‌లో మార్కెట్‌యార్డు నిర్మాణానికి రూ.2 కోట్ల 80 లక్షల నిధులు అవసరమున్నట్లు గుర్తించి ఉన్నతాధికారులకు దాదాపు 3 నెలల క్రితం నివేదికలు పంపించాం. ఇంకా బడ్జెట్ కేటాయించలేదు. ఇప్పటివరకు మార్కెటింగ్ శాఖ నుంచి రూ.22 లక్షల నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తాం.

– పవీణ్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతుధర

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్: రైతులు పండించిన పంటకు కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతుధర లభిస్తోందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో సహకారసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో విండో వైస్‌చైర్మన్ చింతపండు సంపత్, డైరెక్టర్లు తిరుపతి, మల్లయ్య, శారద, నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను ఆదివారం సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి పరిశీలించారు. జూలపల్లి, తేలుకుంట, చీమల పేట గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించి,రైతులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ రమాదేవి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ రమేశ్,వెంకటయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలో ఈదురుగాలులు, వడగండ్ల వానకు వరి, మొక్కజొన్న, మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా ఆదివారం సాయంత్రం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మండలంలోని బుర్హాన్‌మియాపేట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. అధికారులతో పూర్తిస్థాయిలో సర్వే చేయించి ,రైతులకు పరిహారం అందేలా చూస్తానని పేర్కొన్నారు.

దళారులు ధాన్యం కొనుగోలు చేస్తే కేసులు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి, వెన్నంపల్లి, మొట్లపల్లి, చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లి, మంగపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, ఏవో నాగార్జున, పీఏసీఎస్ చైర్మన్లు సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు. మండలంలోని పెగడపల్లిలో వ్యవసాయాధికారులపై పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

సుల్తానాబాద్‌రూరల్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, దేవునిపల్లి, కొదురుపాక, సుద్దాల, కనుకులలో ఏర్పాటు చేసిన న్యం కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బాలాజీ రావు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శం తెలంగాణ

జూలపల్లి: రైతుల సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేసి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నందిస్తున్న ఘనత తెలంగాణకే దక్కుతుందని చెప్పారు.

ఇరుకు గదుల్లో ఇంకెన్నాళ్లు..?



ఓదెలలోని ఎస్సారెస్పీ కార్యాలయం

ఓదెల: ఓదెల, కాల్వశ్రీరాంపూర్ రెండు మండలాలకు కలిపి ఓదెలలో నిర్మించిన ఎస్సారెస్పీ కార్యాలయం ఇరుకుగా మారింది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించినది కావడంతో శిథిలావస్థకు చేరింది. పొలాలకు నీరందడం లేదని ఫిర్యాదు చేసేందుకు వస్తే గది బయటనే నిలబడాల్సి వస్తోంది. కార్యాలయం పక్కన ఉన్న గదులు కూడా శిథిలావస్థకు చేరాయి. తరచూ విషపురుగులు వస్తున్నాయి. గీట్ల ముకుందరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నామమాత్రంగా మరమ్మతు చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అందులో పనిచేసే అధికారులు కూడా ఇబ్బంది పడుతున్నారు. పాత గదులను కూల్చి కొత్త భవనాలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

25న మంథనిలో బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని: పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో ఈ నెల 25న నిర్వహించే పార్టీ ప్రతినిధుల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మంథనిలోని తన నివాసంలో నియోజకవర్గ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి సమావేశంపై చర్చించారు. ఎన్నికలు ఏవైనా గులాబీ జెండా ఎగురడమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలన్నారు. సమష్టి కృషితోనే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీకి తరలిరావాలి

ధర్మారం: నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 25న తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలిరావాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ కోరారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ప్లీనరీ సమావేశానికి మండలం నుంచి 500 మంది పార్టీ శ్రేణులను తరలించాలని ఆయన కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు పుస్కూరి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



ఏఎంసీ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ

కమాన్‌పూర్: కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను ఆదివారం గుండారంలో ఎంపీపీ రాసకొండ లక్ష్మి సన్మానించారు. ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, వైస్ చైర్మన్ చిందం తిరుపతి, సర్పంచ్ ఆకుల ఓదెలు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కమాన్‌పూర్: మండలంలోని గుండారం, గొల్లపల్లె, జూలపల్లి, కమాన్‌పూర్, సిద్దిపల్లెలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంను కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, స్ చైర్మన్ చిందం తిరుపతి,సర్పంచ్‌లు తాటికొండ శంకర్, ఆకుల ఓదెలు, బొల్లపెల్లి శంకర్ గౌడ్, ఎంపీటీసీలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, శేవ్వ శంకరయ్య, డైరెక్టర్లు వైనాల రాజు, సీఈవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడిగా తూముల మహేశ్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి పట్టణ మున్నూరుకాపు సంఘ అధ్యక్షుడిగా బందంపల్లికి చెందిన తూముల మహేశ్ ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రామస్వామి నియామక పత్రం అందించారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలుతెలిపారు.

రత్నాపూర్ గోపాల మిత్రగా శ్రీనివాస్

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి గోపాల మిత్రగా జక్కుల శ్రీనివాస్‌ను పశుసంవర్ధక శాఖ అధికారులు నియమించారు. ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీనివాస్‌ను సర్పంచ్ పల్లె ప్రతిమ, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, ఉప సర్పంచ్ సత్యరెడ్డి సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు పీవీరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



సుల్తాన్‌పూర్‌లో బోనమెత్తిన నాయకులు



లద్నాపూర్‌లో పోచమ్మ బోనాలు

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో శ్రీరేణుకాఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఇంటికో బోనం చొప్పున బైండ్లపూజారుల డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో ఆలయానికి తరలివెళ్లి పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి, సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు సదయ్యగౌడ్ మైక్‌సెట్ అందజేశారు.

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో గీత కార్మికులు ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. శ్రీ రేణుకాఎల్లమ్మ పట్నాలు, బోనాల్లో భాగంగా పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలను గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి పోచమ్మ తల్లి ఆలయంలో ఉంచి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ఎగోలపు సదయ్య గౌడ్,గీతా కార్మికులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

లద్నాపూర్‌లో..

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని లద్నాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకాఎల్లమ్మ కొలుపు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్లతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను కేంద్రం నియంత్రించాలి



మాట్లాడుతున్న కోడిపుంజుల జ్యోతి

జ్యోతినగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై వివక్షత చూపెడుతున్నాయని, గ్యాస్ ధరలు నిత్యావసర సరుకుల ధరలు, కరెంటు బిల్లులతో పాటు ఇతరత్రా పెరుగుతున్న ధరలు ప్రజలు మోయలేనంత వేగంగా పెరిగిపోతున్నాయని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి అన్నారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. దేశంలో అనేక చోట్ల మహిళలపై అత్యాచారాలు, గృహ హింస, రోడ్డుపై మహిళలు ఒంటరిగా తిరిగే పరిస్థితులు లేవని, ఎవరైనా ధైర్యం చేసి తిరిగినచో వారిపై పెట్రోల్ దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నటువంటి ఇల్లులేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, సరోజన, రాజమల్లమ్మ, లలిత, పద్మ, సహాయ కార్యదర్శి రాయమల్లమ్మ, కవిత, కనకలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం ఎప్పుడు ఇస్తారు?



ధాన్యం పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రాములు యాదవ్

ఓదెల: వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఎప్పుడూ ఇస్తారని టీపీసీసీ సభ్యుడు, జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ ప్రశ్నించారు. మండలంలోని పిట్టలపల్లెలో వర్షానికి తడిసిన ధాన్యంను ఆదివారం పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పడిపోయిన మొక్కజొన్న పంటలకు పరిహారం అడ్రస్‌లేదన్నారు. సీఎం కేసీఆర్ ఏరియల్‌సర్వే చేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి ఇస్తానన్న రూ.10 వేలు ఏమయ్యాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. పిట్టలపల్లెలో వర్షానికి కూలిన రాజయ్య ఇంటికి వెంటనే పరిహారం అందించి, రూ. 3 లక్షల పథకంను వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఉపసర్పంచులు వేల్పుల సరోజన, గ్యారవేని నాగరాజు, నాయకులు ఐలయ్య, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రతినిధుల సభ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ఫెర్టిలైజర్‌సిటీ: గోదావరిఖని జీఎం కాలనీ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశాన్ని విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ మాతంగికాలనీలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మాట్లాడారు. ఏప్రిల్ 25న నిర్వహించే పార్టీ ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని కోరారు. రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పీ చైర్మన్ పుట్టమధు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక రావు, పీటీ స్వామి, నారదాసు లక్ష్మణ్, సాగంటి శంకర్, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీషిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ఎలిగేడు: మండలకేంద్రంలోని శ్రీషిర్డీసాయిబాబా ఆలయం 13వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఆలయంలో వైభవంగా నిర్వహచారు. ఈసందర్భంగా సాయినాథుడి ఆలయంలో ఉదయం అభిషేకం, హోమం, మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై సాయినాథున్ని దర్శించుకుని హారతి తీసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

తిరు కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మే 7వతేదీ రథోత్సవం, జాతరతో ఉత్సవాలు ముగియనున్నాయి. 14రోజులు పాటు జరిగే కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకులు కొండపాక రామాచార్యులు, భాగవతచర ఐురేణువు రామిడి వెంకట్రామ్‌రెడ్డి తదితరులు తెలిపారు.

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు ప్రారంభం

గోదావరిఖనిటౌన్: స్థానిక శ్రీ కాశీ శివలింగ సహిత జగద్గురు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం అభిషేకాలు, వీర నారాయణ మహా మంత్ర పఠనం, బ్రహ్మ జ్యోతి, ఏడు రోజుల నిరంతర భజన ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మామిడిపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కుంజాపురం ప్రభాకర్ ఆచారి, ఆరాధన మహోత్సవ కమిటీ కన్వీనర్ మామిడిపల్లి శ్రీధర్, కో కన్వీనర్ కటుకోజ్వల సదానందం,తదితరులు పాల్గొన్నారు.